ABN ఆంధ్రజ్యోతి




షేక్ యాస్మిన్ నుంచి అవార్డు పత్రం, ట్రోఫీని తీసుకుంటున్న సాయినాథ్

# హెచ్ఎంఆర్ఎల్‌కు గోల్డెన్ అవార్డులు

- గార్డెన్ ఫెస్టివల్‌లో 8 సొంతం

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 6(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన గార్డెన్ ఫెస్టివల్-2024లో హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ (హెచ్ఎంఆర్ఎల్)కు 8 గోల్డెన్ అవార్డులు, రోలింగ్ ట్రోఫీ లభించాయి. ఈనెల 4న నాంపల్లి పబ్లిక్‌గార్డెన్‌లో నిర్వహించిన పోటీల్లో భాగంగా ఉద్యానవనశాఖ డైరెక్టర్ షేక్ యాస్మిన్ భాషా చేతుల మీదుగా హెచ్ఎంఆర్ఎల్ సీనియర్ హార్టికల్చర్ ఆఫీసర్ సాయినాథ్ అవార్డును స్వీకరించారు. ఈ సందర్భంగా హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి మాట్లాడుతూ నగరంలోని మెట్రోస్టేషన్లు, రూఫ్ టాప్ గార్డెన్లలో పచ్చదనాన్ని పెంచుతున్నందుకు తమకు ఆరేళ్లుగా అవార్డులు లభిస్తున్నాయన్నారు.